
ఉపనిషత్తులు

# ఈశ - కేన ఉపనిషత్తులు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ఈశ - కేనోపనిషత్తులు

## శ్రీ అరవిందుల ఆంగ్లానువాదము

తెలుగుసేత:

బ్రహ్మశ్రీ దూపనగుంట సుబ్రహ్మణ్యపంతులుగారు.

# ఈశోపనిషత్తు

## తొలిపలుకు

"ఈశోపనిషత్తు శైలియందును భావ పోషణయందును తప్పక ఛాందోగ్య బృహదారణ్యములకన్నను చాలావఱకు తైత్తిరేయ ఐతేరియముల కన్నను వెనుకటిదియై కడు పూర్వ వేదాంతరచనలకు చేరియున్నది. కాని, ఛందోబద్ధమైన యుపనిషత్తులలో నిది యత్యంత ప్రాచీనమైనది. ఉపనిషత్తులు రెండు మహా యుగములకు చేరినవి. మొదటిదియగు పూర్వ యుగమునకు చేరినది వేదసూలములకు దగ్గరగనుండి వేదఋషుల చైత్యభావ విధానమును ప్రతిఫలించుచూ వ్యావహారికాధ్యాత్మికతను కాపాడుచు వచ్చినది. ఈవలి యుగమునకు చేరిన రెండవదాని యందు భావరూపములు నవీనమై ఆద్య సాంకేతికముల కధీన సంబంధములులేక వేదభావ తత్త్వముల ముఖ్యాంశము లను [illegible]టకు ప్రారంభించి అలౌకికము సన్యాసాత్మికమగు ఈవలి వేదాంత మునకు పునాదియైనది. 'ఈశోపనిషత్తు' మొదటిదియగు వేదగణమునకు చేరినది. తీవ్ర మాయావాదియైన శంకరుల కిక్కడే దాటరాని కష్టముల కలిగించినది. ద్వంద్వములను సమరస మొనర్చుటయే దీనియందలి ముఖ్యో ద్దేశము. కేవలలక్ష్యమగు అమృతత్త్వమునకు ఈ లోకమునే క్షేత్రముగ గైకొనుచున్నది. శరీరధారియగు మానవుని యందే ఇక్కడనే సాధనాను భవములకు శరీరమూడిచిన సన్యాసముతో నక్కరలేక సర్వలోకములు సదత్తులు జీవన మరణములు అమృతత్త్వము యున్నటుల భావించు ప్రాచీన వేద సాంప్రదాయముతో నేకీభవించుచున్నది. ఈ భావమెన్నడును మాయాతత్త్వ సిద్ధాంతములనుండి తుదిముట్ట పోలేదు కాని వ్యవహారమును త్యజించుటయే స్వేచ్ఛావిధిగను ప్రశంసనీయమైన యొకేలక్ష్యముగను యధికముగ నొక్కి చెప్పు మార్గమును యెదుర్కొనలేని రెండవపక్షముగ తేలినది.

"పరబ్రహ్మ సత్యముతో జగత్తు జీవనకర్మలు మానవావధి వీని యన్నింటికిగల సంబంధముగూర్చిన సమస్యను పరిశీలించునది ఈశోపనిషత్తు. సంగ్రహమైన పదునెనిమిది మంత్రములలో జీవన మూలసమస్యల చాలావర కన్నింటిని, పరమాత్మ ఏతత్ సంభూతములు, పరమేశుడు యాతనివర్తనములు ఈసర్వమును విశదపరచు కీలకముగ శీఘ్రగతిపరిశీలించినది. ఇందలి ఉద్దేశ మన్యోన్యాను రూపమగు సరళితో కూడిన క్రమానుసారములగు నాలుగు భావపోకడలయందు విపుల పరచబడినది.

ప్రథమ సంచలనము.

చలనము చలనరూపములతో కూడిన జగత్తుయందు వసించి పరిపాలన జేయు నేకము సుస్థిరమగు నాత్మతో మొదటిదానియందు పునాది యేర్పరుపబడినది (1మం...1పా)

ఈ భావమును పురస్కరించుకొని మానవునికి దివ్యజీవన విధానము సూచింపబడినది. ఆశను బహిష్కరించి సర్వమును త్యజించుటచే సర్వమును యనుభవించుట; కోర్కెలేక సర్వమును ఈశ్వరునకు చేరినది, ఇది ఈశ్వరుని కైన ఈశ్వరుని నభివ్యక్తముజేయు కేంద్రమును భావముతో నన్నియు యనుభవించుట. (1మం...2పా)

బహుళంబగు జగద్వర్తనమునందు ఈశునితో నేకమయి ఆత్మయొక్క అనన్యాధీనయనంబయిన స్వేచ్ఛను మూలముగాగొని భౌతికజీవన కర్మముల నవర్ధించుట నుద్ఘోషించినది. ఇతరంబను దృష్టిలేక ఈశ్వరునితో నేకత్వము గాంచిన కర్మలంటుకొనవు గనక నరుడు జీవప్రమాణమగు నూరేండ్లు సర్వకార్యములను జేయుచు యిక్కడ జగత్తునందు జీవించవలెనని నొక్కి చెప్పుచున్నది. ఇదే దివ్యజీవనము. (2 మం.)

జగత్తునందేకంబగు నీశ్వరు డభివ్యక్తమగుటయందు తెలివిలేక ప్రవేశించిన, అడ్డుతగిలినదానికి ఫలము మరణించి అంధకార బంధురంబగు స్థితి

యందు చిక్కుపడుటయని చివరకు ప్రకటించినది — ఆత్మతో నైక్యత జెందక నాత్మను త్యజించువారు యీ లోకములు చేరుదురు. (3 మం.)

## ద్వితీయ సంచలనము.

దీనియందు మొదటిదాని భావములు పునర్గృహీతములై విపులము జేయబడినవి.

ఎప్పుడు సర్వమును తనయందు గల్గి తానన్నిటియందున్నాడో, ఏకత్వము అచలనము యెవని యున్నతతరసత్యమో, ఆ ఏకమగు బ్రహ్మమును-ఈశుడును-బహుళమయిన జగత్తును అభేదములని చూపించినది. (4-5మం.)

దేనివలన మనుజుడు తనను విశ్వ, ఆద్య ఆత్మలతో నైక్యతను గాంచునో తనయందాత్మచే నద్దాని సంభూతులనెల్లను దుఃఖ మోహ వివర్జితుడై గాంచునో ఆ యేకత్వానుభూతియందు జీవనవిధాన మూలము పరిసమాప్తియు కనుగొనబడుచున్నది. అనగా యెల్ల జీవనకు మూలము ఆత్మ—బ్రహ్మము. జన్మసాఫల్యము తనయందు బ్రహ్మమును తత్సంభూతములగు నెల్ల జీవులతో విశ్వముతోసహా దుఃఖము మోహము లేక జూడగల్గుటయే. (6-7 మం.)

## తృతీయ సంచలనము.

దీనియందు జీవనను కర్మములను సమర్థించు భావమునకును వాని దివ్య పరిపూర్ణత సూచనకును మరలుచున్నది.

జగత్తునందును ఏకమగు పురుషుని సంభూతములందును ఈశుని ఆత్మాభివ్యక్త పథములును స్థితులును నిర్దేశింపబడినవి. అతని సంకల్పేచ్ఛల వలననే సృష్టియొక్క యంతర్విధి యేర్పడినదని యుద్ఘోషించుచున్నది.

అనగా బ్రహ్మమునందుండి వ్యక్తమగు నీ జగత్తునందలి యెల్ల స్థితిగతులును ఆ బ్రహ్మముయొక్క సంకల్పము యిచ్ఛలవలననే బహుకాలముగ నడుచుచున్నవి. (8 మం.)

విద్య, అవిద్య: సంభూతి వినాశములు.

మృత్యుతత్త్వమునుండి అమృతత్త్వమునకు ముందుకుపోవుటకు, యుపక్ర మించు, క్రమాభివృద్ధిగాంచు ఆత్మోపలబ్ధికి రెండును కలిసి సహకారులగు చున్నవని సమర్థింపబడినది. అనగా యీ లోకమందలి జీవనము ఎక్కడనో యుండు లోకమందలి జీవనకే పీఠికయను సూచనను తొలగించి జీవన లక్ష్య మగు అమృతత్త్వమునకే జీవనయే క్షేత్రముగ జేయుచున్నది. (9-14 మం.)

చతుర్థ సంచలనము.

ఇందు సూర్య అగ్ని సాంకేతికములద్వారా పరమసత్యలోకము అమృతత్వ లోకములను భూమికలను గూర్చిన భావమును తిరిగి చెప్పు చున్నది (15-16 మం.). ఈ జన్మమందలి ప్రక్రియలను (17 మం.) మరణానంతర స్థితిని (18 మం.) సాంకేతరూపమున సూచించుచున్నది.

ఈశ్వరునియందుండి ఈశ్వర సంకల్పేచ్ఛలవలన నిరంతర మావిష్కారమగుచున్న దిదంతయు గాన నేను నాది యను భావమువదలి యీశ్వరునితో నైక్యతగాంచి సర్వమును జుగుప్సలేక యనుభవించుచూ తనయందు ఆత్మయే యెల్ల జగత్తులో సంభూతి గాంచినదని దుఃఖ మోహములు లేని యనుభూతిజెంది జీవనను దివ్యజీవనగ పరివర్తన మొనర్చు చేయను నీ యుపనిషత్తుయొక్క ముఖ్యప్రబోధము శ్రీఅరవిందుల సిద్ధాంతమును ధృవపరచు చున్నది.

*　　　*　　　*

హరిః ఓమ్. పూర్ణమదః పూర్ణమిదం
పూర్ణాత్పూర్ణ ముదచ్యతే,
పూర్ణస్య పూర్ణమాదాయ
పూర్ణ మేవావశిష్యతే:

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః,

# ఈశావాస్యోపనిషత్తు

మూ. ఈశావాస్యమిదగ్ం సర్వం
యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథా
మా గృధః కస్యస్విద్ధనమ్. (౧)

ఈ సర్వమును ఈశ్వరునిచే వసింపబడుటకై యైనది. జగత్తు (సర్వ వ్యాపకమైన చలనము) నందలిదే ప్రతిఒక జగత్తును (చలనవిశ్వమును). ఆ పరిధిని త్యజించి నీవనుభవింపుము, ఎవని ఆస్తినిన్ని ఆశింపకుము. ౧

1. All this is for habitation† by the Lord, whatsoever is individual universe of movement in the universal motion. By that renounced thou shouldst enjoy; lust not after any man's possession.

---

† వాస్య శబ్దమునకు 'కప్పబడుట' 'ఆచ్ఛాదనముగా ధరించుట' 'వసించుట' అను మూడర్థములుగలవు. మొదటిది సాధారణముగా గ్రహించ బడుచున్నది. శంకరులు యీ అర్థమునే గైకొని శుద్ధమగు బ్రహ్మదృష్టి యందు మనము చూచు నీ మిథ్యాప్రపంచ దృష్టిని వదలవలెనన్నారు. అలా చెప్పినట్లయిన ఉపనిషత్తునందలి పూర్తిభావమును మొదటివాక్యము అసంగతము చేయుచున్నది. దైవము లోకము, త్యాగము భోగము, కర్మము అంతఃస్వేచ్ఛ, వ్యష్టి సమష్టి, సృష్టి స్థితి, నిర్గుణ సగుణ, జ్ఞాన అజ్ఞాన, సత్తు అసత్తు, ఇహ పరలోక జన్మ కైవల్యములను ద్వంద్వములను.

మూ. కుర్వన్నే వేహ కర్మాణి
జిజీవిషేచ్ఛతగ్ం సమాః,
ఏవం త్వయి నాన్యథేతోఽస్తి
నకర్మ లిప్యతే నరే. (౨)

ఇక్కడ—యీప్రపంచమునందు—కర్మముల జేయుచునే† నూరు సంవత్సరములు జీవించ గోరుము. నీయందున్నదదియే, అంతకన్న మరొకటి కాదు; కర్మ మనుజుని (వీడునదయ్యు) అంటుకొనదు.* ౨

2. Doing verily† works in this world one should wish to live a hundred years. Thus it is in thee and not otherwise than this; action cleaves not to a man.*

---

ప్రాధాన్యమగు ఏకత్వదృష్టితో సమరస మొనర్చుటనే ఉపనిషత్తు బోధించుచున్నది. ఎరుకపఱచు, పరిపాలించు ఆత్మకు ప్రపంచము ఉడుపు, ఉనికిపట్టు అనునవి యీ కల్పనయొక్క భావము. ఉపనిషద్భావమునకు రెండవయర్థము సమంజసముగా యున్నది.

† కుర్వన్నేవ 'ఏవ' అను పదమును నొక్కిచెప్పుటచే 'కర్మముల చేయుట చేతనే; వానినుండి విముఖత్వము జెందుట వల్లగాదు' అని వ్యక్తపడు చున్నది.

* ఈ పాదమునకు శంకరుని పాఠమిది: 'నీలో నీలాగు—ఇంతకంటె నితరముకాదు—కర్మ నరుని వదలదు; మొదటివాక్యమునందలి 'కర్మ' శబ్దమునకు దుష్కర్మలనుండి, వాని ఫలములనుండి, విముక్తుడగుటకును, స్వర్గము చేరుటకును, సాధనములుగా అజ్ఞానునకు అనుమతింపబడిన వేదవిహిత యజ్ఞాది క్రతువులు' అను అర్థము నుడివినారు. కాని రెండవసారి యీ

మూ. అసూర్యానామ తే లోకా
అంధేన తమసావృతాః,
తాగ్ంస్తే ప్రేత్యాభిగచ్ఛన్తి
యే కేచాత్మహనో జనాః. (౩)

సూర్యుడు లేని† వాలోకములు, కటిక చీకటితో నావరించబడినవి. ఆత్మహంతకులైన వారందరు మరణించి అక్కడికి పోవుచున్నారు. ౩

3. Sunless† are those worlds and enveloped in blind gloom whereto all they in their passing hence resort who are slayers of their s uls.

---

శబ్దమునకు ప్రత్యక్ష విరుద్ధమగు 'చెడ్డకర్మ'లని అర్థము చేసినారు. ఈ మంత్రము అజ్ఞానునికి యిచ్చిన అవకాశమని చెప్పుచున్నారు. జ్ఞాని కర్మలను ప్రపంచమును వదలి అరణ్యమునకు వెళ్ళుము' అన్నారు. ఈ విధముగా అర్థము చేసుకొనిన ఆ మంత్రభావపోరణ అస్వాభావికము, అసంగతమగు చున్నది. నేననుసరించిన పాఠము, ఉపనిషత్తునకు సరళము, చక్కనైన భావమిచ్చునని నాకు తోచుచున్నది.

† 'అసూర్య' సూర్యుడులేని 'అసుర్య' అసుర, అద్వైతికము అని రెండు పాఠములు కలవు. ఉపనిషత్తు అంతమందలి నాల్గు మంత్రములలోని చరమసిద్ధాంతమునకు పునాదిమంత్రము యినాది. ఇందలి సూచనలు అక్కడ విపులపరుపబడినవి. సూర్యునిగూర్చిన ప్రార్థన, అసూర్యలోకములను వాటి అంధకారములను తిరిగి సూచించుచున్నవి. ఇదే తొమ్మిది, పండ్రెండు మంత్రములలో తిరిగి చెప్పబడినవి. సూర్యుడు, సూర్యకిరణములకు యితర ఉపనిషత్తులయందుగూడ తేజోమయ లోకములతో సన్నిహిత సంబంధము

మూ. అనేజదేకం మనసో జవీయో
నైనద్దేవా ఆప్నువన్ పూర్వమర్షత్ ।
తద్ధావతోఽన్యానత్యేతి తిష్ఠత్
తస్మిన్నపో మాతరిశ్వా దధాతి ॥ (౪)

చలింపనిది ఏకము—మనస్సుకన్న వేగవంతమైనది. దానిని దేవతలు చేరలేరు. ఏలన అది యెల్లప్పుడు ముందుకు సాగిపోవుచున్నది. అది నిలుచుండియు యితరులు పరుగెత్తుచుండగా వారలనది యతిక్రమించుచున్నది. దానియందు ప్రాణాధిపతి† (మాతరిశ్వుడు) జలముల* (అపస్సుల) ప్రతిష్ఠించెను.

4. One unmoving that is swifter than mind. That the Gods reach not, for it progresses ever in front. That, standing passes beyond others as they run. In That the Master of Life† establishes the waters.*

---

కాననగు. వాని స్వాభావిక ప్రతిపక్షములు చీకటి— సూర్యరహితము, కాని అసురలోకములు కావు.

† మాతరిశ్వుడనగా 'మాతయందు లేక నిముడ్చుకొన్న దానియందు విస్తరించువాడు'—యిముడ్చుకొన్నది మాతృభూతమైనను, ఆకాశమైనను కావచ్చును. లేదా వేదములో భూమియనంబడు భౌతికశక్తియు కావచ్చును. దీనినే యిక్కడ మాతయని నుడువబడినది. వేదమందిది వాయుదేవునకొక నామము. ఆతడు ప్రాణమందు, జీవశక్తియందు, దివ్యతత్వమునకు ప్రతినిధియై పదార్థమందు వ్యాపించి దాని రూపములను ప్రాణవంతము చేయును. జగత్తునందలి యెల్లరూపములలో నధిష్ఠించు దివ్యజీవశక్తినది ఇచ్చట సూచించుచున్నది.

* 'అపస్సు' శుక్ల యజుర్వేద పాఠోచ్చారణ ప్రకారము 'జలము'లానే

మూ. తదేజతి తన్నైజతి తద్దూరే తద్వన్తికే,
తదన్తరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః.
(౫)

అది చలించు చున్నది. అది చలించలేదు: అది దూరముగ నున్నది. మరియు దగ్గరగ నున్నది. అది యన్నింటి లోపల నున్నది. మరియు నది యన్నింటి వెలుపల నున్నది.

5. That moves and That moves not; That is far and the same is near; That is within all this and That also is outside all this.

---

యర్థమీయగలదు. ఈ ఉచ్చారణను త్రోసిపుచ్చినచో దీనికేకవచన రూప 'అపస్సు' పని, కర్మగా గ్రహించవలెను. కాని శంకరులు దానిని బహువచనముగ కర్మలని యర్థము చేసినారు. వేదమందలి యీ పదప్రయోగ నిజభావము మరచి, ప్రాయశః పంచభూతములలో నాల్గవదియగు ద్రవపదార్థమని నీరని, అన్వయించుటచే నీ చిక్కు కల్గినది. ఈ యన్వయమీ సందర్భమున కేవల మసమంజసము. కాని సప్తధారలు, సింధువులు, సప్తధేనువులని నుడవబడిన జలము వేదమందు భూర్భువస్సువః యను మూడవరా వ్యాహృతులకును, మహః జన తపస్సత్యంబులను నాల్గు పరా వ్యాహృతులకును సాంకేతికములు. ఈ దృష్టియే సప్తవ్యాహృతు లొకటొకటి ప్రత్యేకముగ వ్యవహరించు సప్తలోకముల గూర్చిన ప్రాచీన భావమునకు మూలమగుచున్నది. ఉపనిషత్తునందీ పదమున కిదియే స్పష్టముగ వాస్తవార్థము.

మూ. యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యే వానుపశ్యతి,
సర్వభూతేషు చాత్మానం తతోన విజుగుప్సతే. (౬)

సర్వ భూతముల యందంతట నెవడాత్మను చూచుచున్నాడో, ఆత్మ యందన్ని భూతములను కనుచున్నాడో అతడెద్దాని నేవగించడు.

6. But he who sees everywhere the Self in all existences and all existences in the Self shrinks not thereafter from aught.

మూ యస్మిన్ సర్వాణి భూతాని ఆత్మైవాభూద్విజానతః
తత్రకో మోహః కశ్శోకః ఏకత్వ మనుపశ్యతః (౭)

ఎవనియందాత్మపురుషుడే ఆ భూతంబులైన సర్వభూతంబులాయనో* అతనికి పూర్ణ జ్ఞానంబుండుటవలన నతడేల విమోహితుడగు. సర్వత్ర ఏకత్వ మీక్షించు నతడేల దుఃఖితుడగు?—

7. He in whom it is the Self-Being that has become all existences that are Becomings,* for he has the perfect knowledge, how shall he be deluded, whence shall he have grief who sees everywhere oneness?

---

* 'సర్వాని భూతాని' అను పదము శబ్దార్థరీత్యా 'సంభూతములగు నన్నియు', స్వయంభువు అక్షరుడగు ఆత్మకు ప్రతిపక్షము — సాధారణముగా నా యసంపూర్ణ వాక్యమునకు యెల్ల భూతములని యర్థము, కాని అందలి శబ్దార్థము "భూతాని అభూత్" ఆభూతములాయెను అను పదములపై నొక్క బడినది. అనగా మానవునియందు దేనివలన నాతనియందుండేకె కాత్మ సర్వ

మూ. సపర్యగా చ్ఛుక్రమకాయ మవ్రణ
మస్నావిరగ్ం శుద్ధ మపాంపవిద్ధమ్,
కవి ర్మనీషీ పరిభూస్స్వయంభూ ర్యాథాతథ్యతోఽ
ర్థాన్ వ్యదధా చ్ఛాశ్వతీభ్య స్సమాభ్యః. (౮)

సర్వోప గతుండైన యాతడు— ప్రకాశ పూరితమైనది, కళావిహీన మైనది, అసంపూర్ణతా సూచనాభావమైనది, నరములులేనిది, శుద్ధమైనది, పాపముచే గ్రుచ్చబడినది యది. ద్రష్ట, మనీషి,* సర్వత్రా భూతమైనవాడు స్వయంభువు బహు కాలముగ అర్థములను వానిని వానిస్వభావాను సారముగ చక్కగా నిర్మించెను.

8. It is He that has gone abroad–That which is bright, bodiless, without scar of imperfection, without sinews, pure unpierced by evil. The Seer, the Thinker,* the One who becomes everywhere, the self-existent has ordered objects perfectly according to their nature from years sempiternal.

---

భూతముల నావరించుటకు విస్తరించి జగత్తునందలి బహుళ రూపములలో నేకంబెట్లు తా ప్రత్యక్షమగుచున్నదో యా నిరంతరక్రియ నుపలబ్ధి నొంద కూడునో యా పరాచేతనను సాధించవలెనని భావము.

8 వేదమునందు 'కవి' ద్రష్ట, కును మనీషి, చింతనా శీలునకును స్ఫుటమగు వ్యత్యాసమున్నది. ఎయ్యది ప్రత్యక్ష దర్శన ప్రకారములచే పదార్థముల నిజ మూలరూపములను వాని యదార్థాన్యోన్యానుబంధములను కనునో ఆ దివ్య పరా మానసిక జ్ఞానమును మొదటిది సూచించుచున్నది. రెండవ దన్ననో, కష్టించి కృషిసల్పెడి మానసము; అయ్యది విభిన్న చేతనము

మూ. అన్ధంతమః ప్రవిశన్తి యేఽ విద్యాముపాసతే
తతో భూయ ఇవ తే తమో య ఉ విద్యాయాగ్ం రతాః.

(౯)

అవిద్యను వెంబడించువారు గ్రుడ్డిచీకటిలోను, విద్యయందుమాత్ర మెవరాసక్తి కలిగియుందురో వారు మహత్తరమైన చీకటియా యను దాని యందును ప్రవేశింతురు.

9. Into a blind darkness they enter who follow after the Ignorance, they as if into a greater darkness who devote themselves to the Knowledge alone.

మూ. అన్యదే వాహుర్విద్యయా అన్యదేవాహురవిద్యయా
ఇతి శుశ్రుమ ధీరాణాం యే న స్తద్విచచక్షిరే. (౧౦)

విద్యవలన లభించునది నిజముగా* మరొకటియని చెప్పబడినది. అవిద్యవలన లభించునది వేరొకటి; దానిని మాబుద్ధికి నెఱుకపరచిన ధీరుల నుండి మేమువినిన జ్ఞానమిది.

10. Other verily,* it is said is that which comes by the knowledge, other that which comes by the Ignorance; this is the lore we have received from the wise who revealed That to our understanding.

---

నందుండి కానున్న విషయములద్వారా ఇహమందు వాస్తవరూప వికాసముల నుండి పరమందు స్వతస్సిద్ధమగు బ్రహ్మయందలి వాని తథ్యత వరకును కృషి సల్పును.

* అన్యదేవా—ఇచ్చో 'ఏవ' అన్యత్‌ను బలపరచుచున్నది. "ముందటి

మూ. విద్యాంచా విద్యాంచయ స్తద్వేదోభయగ్ సహ
అవిద్యయా మృత్యుంతీర్త్వా
విద్యయాఽ మృతమశ్నుతే. (౧౧)

విద్యావిద్యలు రెండు నొకటిలోనివే యని ఎవ్వడెఱుగునో అవిద్యచే మృత్యువుని తరించి విద్యచే నమృతత్వమును పొందుచున్నాడు.

11. He who knows That as both in one, the Knowledge and the Ignorance, by the Ignorance crosses beyond death and by the Knowledge enjoys Immortality.

మూ అన్ధంతమః ప్రవిశన్తి
యేఽసమ్భూతిముపాసతే।
తతో భూయ ఇవ తేతమో
యఉసంభూత్యాగ్ రతాః. (౧౨)

అసంభూతిని వెంబడించువారు గ్రుడ్డి చీకటియందును, సంభూతియందు మాత్ర మెవరాసక్తి కల్గియుందురో వారు మహత్తరమైన చీకటియా యను దానియందును ప్రవేశింతురు.

12. Into a blind darkness they enter who follow after the Non-Birth, they as if into greater darkness who devote themselves to the Birth alone.

---

మంత్రములో నుడివినదానికన్న విభిన్నమగు ఫలితమునకు విద్యావిద్యలు దారితీయుచున్నవి". రాబోవు మంత్రములో 'అన్యత్'కు అర్థము విశదము చేయబడినది. "విద్యకొక ఫలితమును, అవిద్యకింకొకటి"యను సామాన్యా

మూ. అన్యదేవాహుస్సమ్భవా
దన్య దేవాహురసమ్భవాత్
ఇతిశుశ్రుమ ధీరాణాం
యేన స్తద్విచచక్షిరే. (౧౩)

సంభవమువలన లభించునది నిజముగా మరొకటియని చెప్పబడినది, అసంభవమువలన లభించునది వేరొకటి; దానిని మాబుద్ధికి తెలుకపరచిన ధీరులనుండి మేమువినిన జ్ఞానమిది.

13. Other, verily, it is said, is that which comes by the Birth, other that which comes by the Non-Birth; this is the lore we have received from the wise who revealed That our understanding.

మూ. సమ్భూతించవినాశంచ
యస్తద్వేదోభయగ్ం సహ
వినాశేనమృత్యుంతీర్త్వా౽
సమ్భూత్యా౽మృత మశ్నుతే. (౧౪)

సంభూతి వినాశనములు (ప్రభవః ప్రళయములు) రెండు నొకటిలోనివే యని ఎవ్వడెరుగునో వినాశనముచే (ప్రళయముచే) మృత్యువును తరించి సంభూతిచే (ప్రభవముచే) అమృతత్వమును పొందుచున్నాడు.

---

రము, సర్వసామాన్యమైన విషయమెక్కువాడంబరముతో, భావము నణు మాత్రము పెంపుచేయక సందర్భానుసారమునుకాక చెప్పినదగు.

14. He who knows That as both in one the Birth and the dissolution of Birth, by the dissolution crosses beyond death and by the Birth enjoys Immortality.

మూ. హిరణ్మ యేనపాత్రేణ
సత్యస్యాపిహితం ముఖం
తత్త్వంపూషన్న పావృణు
సత్య ధర్మాయదృష్టయే. (౧౫)

సత్యముయొక్క ముఖము ప్రకాశవంతమగు బంగారుమూతచే కప్పబడినది; ఓపూషనుడా* సత్య ధర్మముకొఱకు, దృష్టికొరకు దానిని నీవు తొలగింపుము.

15. The face of Truth is covered with a brilliant golden lid; that do thou remove, O Fosterer,* for the law of the Truth, for sight.

---

* వేదమందలి అంతర్భావములో సూర్యుడు, సూర్యభగవానుడు, విషయములయొక్క శుద్ధ స్వయంప్రకాశ సత్యరూపమై మనోతీతమైన ద్రష్ట యొక్క దివ్యప్రకాశమును సూచించుచున్నాడు. అతని ముఖ్యశక్తి, వేదమందు దృష్టి యనంబరగు స్వయంప్రకాశ జ్ఞానము. అతనిరాష్ట్రము సత్యం ఋతం బృహత్తని వర్ణింపబడినది. అతను పూషనుడు వృద్ధిపరచువాడు ఏలన మానవుని పరిమితము అంధకార బంధురమగు చేతనయందుండి ప్రకాశవంతము అపారమగు చేతనకు గొనిపోయి యాతని నాతడు పెంపుచేయు. అతను ఏకైక ద్రష్ట, ఏకత్వమును దర్శించినవాడు, ఆత్మవిదుడు ఉత్తమోత్తమ దృష్టికి దారితీయువాడు. అతడు యముడు నియంత, శాసించునాతడు

మం. వాయురనిలమమృతమథేదం
భస్మాంతగ్ం శరీరం
ఓం క్రతో స్మర కృతగ్ం స్మర
క్రతో స్మర కృతగ్ం స్మర. (౧౭)

విషయములందలి‡ ప్రాణము అమృతమయము. కాని శరీరము చివరకు భస్మమగునదే. ఓం! ఓ చైతన్యమా, జ్ఞప్తి యందుంచుకొనుము. ఆ చేసిన దానిని జ్ఞప్తి యందుంచుకొనుము— ఓ చైతన్యమా, ఆ చేసినదానిని జ్ఞప్తి యందుంచుకొనుము.

17. The Breath of things‡ is an immortal Life, but of the body ashes are the end. OM! O Will,* remember, that which was done remember! O Will, remember, that which was done remember.

---

ర్శించుచున్నాడు. ఈ అంతర్విధానముయొక్క ఫలితము దివ్యుడగు జగదాత్మయందు సర్వభూతముల ఏకత్వ దర్శనమగు.

‡ వేదాంతమందు మాతరిశ్వ అనబడినవాయువు విశ్వమందలి ప్రాణశక్తి, సూర్యతేజమందాతడు సృష్టియొక్క అమృత తత్వముగ ప్రత్యక్షమగుచున్నాడు. శరీరమందలి ప్రాణము- జనన మరణములు అద్దాని విశేష బాహ్య విధానము మాత్రమే.

* వేదమందలి 'క్రతు' శబ్దమునకు కొన్నివేళల కర్మయనియు మరికొన్ని సమయములందు మనచ్చేతన యదిశ్చను సూచించు కార్యనిర్వహణ శక్తియను అర్థము కలదు. ఈ శక్తి అగ్ని యగుచున్నది. ప్రథమమున అతడు పదార్థమందు వేడి, వెలుగు, భౌతికశక్తిగా అభివ్యక్తమగు దివ్యశక్తి అగుచున్నాడు. తర్వాత మానవ చేతస్సునందితర సూత్రములలో వేర్వేరు

మం. వాయురనిలమమృతమథేదం
భస్మాన్తగ్ శరీరం
ఓం క్రతో స్మర కృతగ్ స్మర
క్రతో స్మర కృతగ్ స్మర. (౧౭)

విషయములందలి‡ ప్రాణము అమృతమయము. కాని శరీరము చివరకు భస్మమగునదే. ఓం! ఓ చైతన్యమా, జ్ఞప్తియందుంచుకొనుము. ఆ చేసిన దానిని జ్ఞప్తియందుంచుకొనుము— ఓ చైతన్యమా, ఆ చేసినదానిని జ్ఞప్తియందుంచుకొనుము.

17. The Breath of things‡ is an immortal Life, but of the body ashes are the end. OM! O Will,* remember, that which was done remember! O Will, remember, that which was done remember.

---

ర్థించుచున్నాడు. ఈ అంతర్విధానముయొక్క ఫలితము దివ్యుడగు జగదాత్మయందు సర్వభూతముల ఏకత్వ దర్శనమగు.

‡ వేదాంతమున మాతరిశ్వ అనబడినవాయువు విశ్వమందలి ప్రాణశక్తి, సూర్యతేజమందాతడు సృష్టియొక్క అమృత తత్వముగ ప్రత్యక్షమగుచున్నాడు. శరీరమందలి ప్రాణము- జనన మరణములు అద్దాని విశేష బాహ్య విధానము మాత్రమే.

* వేదమందలి 'క్రతు' శబ్దమునకు కొన్నివేళల కర్మయనియు మరికొన్ని సమయములందు మనచ్చేతన యదిశ్చను సూచించు కార్యనిర్వహణ శక్తియను అర్థము కలదు. ఈ శక్తి అగ్ని యగుచున్నది. ప్రథమమున అతడు పదార్థమందు వేడి, వెలుగు, భౌతికశక్తిగా అభివ్యక్తమగు దివ్యశక్తి అగుచున్నాడు. తర్వాత మానవ చేతస్సునందితర సూత్రములలో వేర్వేరు

మం. అగ్నే నయసుపథా రాయే
అస్మాన్ విశ్వానిదేవ వయునాని విద్వాన్
యుయోధ్య స్మజ్జుహురాణమేనో
భూయిష్ఠాం తేనమ ఉక్తింవిధేమ. (౧౮)

ఓ అగ్నిదేవా, అభివ్యక్తమైన వాని నన్నింటిని తెలిసికొని, ఆనందముచేకూర మమ్ము మంచిమార్గమునందు నడిపింపుము. పాపములను‡ కుటిల వంచనమును మానుండి తొలగింపుము. నీ కొఱకు మతి సమగ్రమగు నమస్కారవాక్కు నర్పించు చున్నాము.*

18. O God Agni, knowing all things that are manifested, lead us by the good path to the felicity; remove from us the devious attraction of sin.‡ To thee completest speech of submission we would dispose.*

---

పాపముల హరించి ఊర్ధ్వగామియై సత్యానందములకాతని క్రమాభివృద్ధియగు ఆవిష్కారము ద్వారా నడుపుచున్నాడు.

‡ ఈ మంత్రము సాంతముగ వేదమునుంచి గ్రహింపబడినది. వేదమందు పాపమనగా మంచిమార్గమునుండి పెడత్రోవకు మనుజుని బాహ్యాంతఃకరణములలో ప్రేరేపించి పరుగెత్తించునది ఋజుఃపంథా, ఋతస్యపంథా చక్కనిమార్గము, ప్రవర్ధమానమగు సత్యతేజములకు గొంపోవు సరళమార్గమొకటి గలదు. అయ్యదనంత భూమికలకు "వితానిపృష్ఠాని" అనంత తరుశాలాంతర పంథలవైపు నడిపించుచున్నది. అంత మన నిజధర్మము స్వాభావికముగ మనల మనసిద్ధికి గొంపోగలదు. పాపమందుచు వ్యతిరేకముగ కుంటుబడి మోడుపల్లముల పరిమితి భూమికలకు (దురితాని, వృజినాని) వక్ర

మార్గములద్వారా దాని బలవంతముతో నడిపించును.

* 'విధేమ' అను పదము యజ్ఞవిధియందుపయోగింపబడి దేవతలకు హావిర్భాగముల నిచ్చుటను, సామాన్యముగ యజ్ఞము, క్రతువు, ఆరాధనసే తెలుపుచున్నది. వేదమందలి నమస్సు అంతర్బాహ్యనమస్కృతి. మనయందు జగత్తునందుండు దివ్యపురుషునకు మన స్వమాధీనతా చిహ్నమగు. ఇచ్ఛా నంతర్వైరములనుండి విముక్తినొందుట కగ్నికి దివ్యేచ్ఛాశక్తికహంకారాత్మక మానవాద వరప్రకృతియొక్క సర్వోపకరణములను పూర్ణముగ నివేదించి ఆత్మసమర్పణంబొనర్చుటగు. అయ్యది మనుజాత్మను సత్యముద్వారా అధ్యాత్మైశ్వర్యముల(రాయె)తో నిండిన సుఖమునకు గొంపోవును. ఆ యానంద స్థితి విశ్వమందలి దివ్యసృష్టి మూలంబగు మానవునియందు దివ్యజీవన కాధారంబని వేదోపదేశకులచే తలంపబడిన శుద్ధ ప్రేమానంద సూత్రముయొక్క ఆత్మ తత్వరూపము. అహంకారమువలన ఈ సూత్రము వికారముచెంది అధోలోకమందాశా కామములుగ కాన్పించుచున్నది.

*　　　　*　　　　*

హరిః ఓమ్. పూర్ణమదః పూర్ణమిదం
పూర్ణాత్పూర్ణ ముదచ్యతే,
పూర్ణస్య పూర్ణమాదాయ
పూర్ణ మేవావశిష్యతే:

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః.

# కేనోపనిషత్తు

## తొలిపలుకు

"బ్రహ్మచేతనకును మనోచేతనకును మధ్యగల సంబంధమును విచారించుచున్నదీ యుపనిషత్తు. భౌతికమునందు పనిచేయు ప్రాణశక్తి మనోశక్తులచే వ్యక్తమగునట్టి జడముకాని సూక్ష్మశక్తులు దేవతలు. అశరీరశక్తుల నతిక్రమించి వానిని ధరించుచు వానికన్న భూమంబగు యాత్మ—బ్రహ్మము—యొకటి కలదు. శారీరులమగు మనయందది సూక్ష్మరూపముతోనుండు అధిదైవతము స్థూలమగు అధిభూతమునకన్న వేరైనదియై మనఃప్రాణములచే సూచింపబడుచున్నది. మనఃప్రాణములయందు దేవతలకు స్వాభావికమగు ప్రక్రియ లభించుచున్నది. ఉపనిషత్తు అధిదైవతము, ఆధ్యాత్మములకు గల సంబంధమును విచారించుచున్నది. విశ్వదేవతలగు ఇంద్ర,వాయు, అగ్నులచే మనస్సు, ప్రాణము, వాక్కు, ఇంద్రియములు నియతంబగుచున్నవి. ఈ సూక్ష్మ విశ్వశక్తులే సృష్టికి మూలములై మనఃప్రాణములను నిజముగ సంచలింపజేయుచున్నవా? లేక వానికన్నిటి వెనుక యొక్కటియై నైక్యపఱచు వృత్తమశక్తి కలదాయని ప్రశ్నించుచున్నదీ యుపనిషత్తు. సృష్టికి వెనుక నట్టి మహత్తరశక్తి గలదని బదులిడుచున్నది.

శరీరధారియగు జీవి మనస్సు నందభివృద్ధి—వికాసము—గాంచినప్పుడే మనోమయుడై మనః ప్రాణ శరీరములను గుర్తించును. మనస్సారీతి తన వెనుకనుండు దాని నెఱుంగదు. కాని అది మనస్సు నెఱుంగు. మనోమయుండగు పురుషుడు దాని రూపములనుండి తన నిజాత్మను విముక్తమైనదిగ జేయగనే అది తానని యెఱింగి దానిచే మనస్సుకన్న యెక్కువ సత్యమైనదానికిని మనస్సునకునుగల వాస్తవ సంబంధమునుకూడ గుర్తించును మనస్సును దాని యుపకరణములను దాటి తనయందు బ్రహ్మమునందు ప్రవేశింపగల్గు టెట్లనునది మనోమయ పురుషునకు పరమలక్ష్యమగునంత—సృష్టియందన్నిటికన్న ముఖ్యమగు సమస్యయగు; మనః ప్రాణ శరీరములకన్న మహత్తరమైనదొకటి కలదనినయెడ మనుజు లిక్కడుపాఠించి. వెంబడించు

రూపానుభవములతో కూడిన జీవనము మాత్రము ప్రబోధముగాంచిన జీవి అంతిమ ఫలము కానేరదు. మృత్యుమయమగు నీ లోకమునుండి విముక్తి గాంచి దానికావలనుండు తన స్వధామమగు అమృతత్వమును బడయవలెను. కాని యీ బ్రహ్మచేతన సాక్షాత్కారము భౌతిక—మనోలోకములకు భిన్నమై వానికి వాని చర్యలకు సంబంధములేక యుండలేదని యుపనిషత్తు చెప్పుచున్నది. బ్రహ్మ జగదీశ్వరుడు. మర్త్యచేతనమందలి దైవశక్తులతనివి. బ్రహ్మము పోరి జయించుట వలననే వీరికి జయముకలిగి వృద్ధిజెందిరి. దానికన్న అధిక సత్యమును ఆనందోత్కృష్టమును పరిపూర్ణము నేది యగుచున్నదో అద్దాని బాహ్యాల్ప ప్రవర్తనమే జగత్తు. అయ్యది యనంతము, అమృతశక్తిమయమగు ఆనందము. విశుద్ధము, కేవలమగు ఆ యానందమునే మనుజులన్వేషించి యుపాసింపవలసినది. ఈ లోకమందలి కోర్కెలను కాదు. తన సర్వకోశములయందు దానిని వెంబడించుటయే ఏకైక సత్యము, ఏకైక జ్ఞానము. ఈ జ్ఞానము నెవ్వరెఱింగి సర్వభూతములయందు జూచెదరో వారమృతత్వమును గాంతురు. వారిని యెల్ల భూతములు వాంఛించును. ఈ జ్ఞానమునకు తపస్సు, ఆత్మనిగ్రహము, కర్మలు పునాదులు; వేదములు అంగములు: సత్యము యునికిపట్టు ఈ జ్ఞానమును పొందినవాడు పాపమును ఛేదించి విపులము అనంతమగు మనో స్వర్గములోను అంతకు పైనుండు యుత్కృష్ట లోకములోను ప్రతిష్ఠింపబడును. సర్వభూమికలయందు అమృతత్వమును బడయును. ఉపనిషత్తునందలి భావమిది యగుటచే నిది శ్రీవారి సిద్ధాంతముల నెంతేని దృఢపఱచుచున్నది.

*　　　　*　　　　*

శాంతి: ఓమ్. సహనా వవతు। సహనౌ భునక్తు। సహవీర్యం
కరవావహై। తేజస్వినా వధీత మస్తు మా
విద్విషావహై। ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః॥

# కేనోపనిషత్తు

## ప్రథమ ఖండము

—o—

మూ. కేనేషితం పతతి ప్రేషితం మనః
కేనప్రాణః ప్రథమః ప్రైతి యుక్తః
కేనేషితాం వాచమిమాం వదన్తి
చక్షుశ్శ్రోత్రం క ఉ దేవో యునక్తి॥ (౧)

ఎవని ప్రేరణమున తన మనస్సు లక్ష్యముపై ప్రయోగింపబడుచున్నది? ప్రప్రథమమున ప్రాణమద్దాని మార్గముల ముందుకు జన నెవనిచో సమకూర్చ బడినది? మనుజులు పలించు యీ వాక్కు ఎవనిచే ప్రేరితము? ఏ దేవుడు నేత్రమును చెవిని వాని పనులకు పూన్చుచున్నాడు?

1. By whom missioned falls the mind shot to its mark? By whom yoked does the first life-breath move forward on its paths? By whom impelled is this word that men speak? What god set eye and ear to their workings?

మూ. శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనో
యద్వాచోహవాచం స ఉ ప్రాణస్య ప్రాణః
చక్షుషశ్చక్షు రతిముచ్యధీరాః
ప్రేత్యాస్మాల్లోకా దమృతా భవన్తి॥ (౨)

ఏది వినికికి వెనుకనుండు వినికియో. మనస్సుయొక్క మనస్సో, పలుకునకు వెనుకనుండు వాక్కో, ప్రాణముయొక్క ప్రాణాధారమో, చూపునకు వెనుకనుండు చూపుకూడ అదియే యై యున్నది.

2. That which is hearing behind the hearing, mind of mind, the word behind the speech, that too is life of the life-breath, sight behind the sight, the wise find their release be_ond and passing forward from this world they become immortal.

మూ. నతత్ర చక్షుర్గచ్ఛతి నవాగ్గచ్ఛతి నో మనో
నవిద్మో న విజానీమో యథైతదనుశిష్యాత్।
అన్యదేవతద్విదితాదథో అవిదితాదధి,
ఇతిశుశ్రుమ పూర్వేషాం యేనస్తద్వ్యాచచక్షిరే॥ (3)

అచ్చో దృష్టి పొఱనేఱదు, వాక్కు చేరనేఱదు, మనస్సు అందలేదు. దానినెటుల బోధింపవలసినది మాకు తెలియదు, మేము చింతింపజాలము. ఏలన, అది తెలిసినదానికన్న వేరైనది, తెలియని దాని కావలను అతీతముగ నున్నది; దానిని మా బుద్ధికి తెలియబరచిన పూర్వుల వలన ఆ విధముగ మేము విన్నాము.

3. There sight attains not, nor speech attains, nor the mind. We know not nor can we discern how one should teach of That; for it is other than the known, and it is above beyond the unknown; so have we heard from the men of old who have declared That to our understanding.

మూ. యద్వాచానభ్యుదితం
యేన వాగభ్యుద్యతే।
తదేవ బ్రహ్మత్వం విద్ధి
నేదం యదిద ముపాసతే॥ (౪)

ఏది వాక్కుచే వ్యక్తము కాకుండునో, దేనిచే వాక్కు వ్యక్తమగుచున్నదో, నిశ్చయముగ అదే బ్రహ్మమని యెఱుంగుము, ఇచ్చట మనుజులు దేనిని అనుసరించు (వుపాసించు) చున్నారో అది కాదు.

4. That which remains unexpressed by the word, that by which the word is expressed, know that indeed to be the Brahman, not this which men follow after here.

మూ. యన్మనసా న మనుతే
యేనాహుర్మనో మతం।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి
నేదం యదిద ముపాసతే॥ (౫)

ఏది మనస్సుచే చింతింపదో,* దేనివలన మనస్సు చింతనమగుచున్నదో నిశ్చయముగ అదే బ్రహ్మమని యెఱుంగుము. ఇచ్చట మనుజులు దేనిని అనుసరించు (వుపాసించు) చున్నారో అది కాదు.

5. That which not by the mind, that by which the mind is thought, know That indeed to be the Brahman, not this which men follow after here.

---

* దేనిని మనుజుడు మనస్సుతో చింతింపడో

మూ. యచ్చక్షుషా నపశ్యతి

యేనచక్షూంషిపశ్యతి।

తదేవ బ్రహ్మ త్వం విద్ధి

నేదం యదిద ముపాసతే॥ (౬)

ఏది కనులతో చూడబడదో‡ ఒకడు దేనివలన కనులయందుచూపులను చూచుచున్నాడో. నిశ్చయముగ అదే బ్రహ్మమని యెఱుంగుము. ఇచ్చట మనుజులు దేనిని అనుసరించు (వుపాసించు) చున్నారో అది కాదు.

6. That which sees not with the eye that by which one sees the eye's seeings, know That indeed to be the Brahman, not this which man follow after here.

మూ. యచ్ఛ్రోత్రేణ నశృణోతి

యేనశ్రోత్ర మిదం శ్రుతం

తదేవ బ్రహ్మత్వం విద్ధి

నేదం యదిద ముపాసతే॥ (౭)

ఏది చెవితో వినదో* దేనివలన వినికి వినబడునో, అదీ బ్రహ్మమని యెఱుంగుము. దేనిని మనుజులిక్కడ అనుసరించు (వుపాసించు) చున్నారో అది కాదు.

---

‡ దేనిని మనుజుడు కనులతో చూడడో

* దేనిని మనుజుడు చెవితో వినడో

7. That which hears not with the ear that by which hearing is heard, know That to be the Brahman, not this which men follow after here.

మూ. యత్ప్రాణే నప్రాణితి
యేన ప్రాణః ప్రణీయతే।
తదేవ బ్రహ్మత్వం విద్ధి
నేదం యదిద ముపాసతే॥ (౮)

ఏది శ్వాసముతో ఊపిరిసల్పదో, (ప్రాణముచే ప్రాణవంతము కాదో)† దేనివలన ప్రాణవాయువద్దాని మార్గముల ముందుకు నడుపబడుచున్నదో, నిశ్చయముగ అదే బ్రహ్మమని యెఱుంగుము, ఇచ్చటమనుజులు దేనిని అనుసరించు (ఉపాసించు) చున్నారో అది కాదు.

8. That which breathes not with the breath, that by which life-breath is led forward in its paths, know that indeed to be the Brahman, not this which men follow after here.

## ద్వితీయ ఖండము

—o—

మూ. యదిమన్యసే సువేదేతి దభ్రమేవాపి
నూనం త్వం వేత్థ బ్రహ్మణో రూపం
యదస్యత్వం యదస్యదేవేష్వథను
మీమాంస్యమేవతే మన్యే విదితమ్॥ (౧)

† మనుజుడే శ్వాసముతో ఊపిరిసల్పడో—ఆఘ్రాణించడో—

దానిని నీవు బాగా తెలిసికొన్నానని నీవనుకొన్నచో, నీవు తెలిసికొని నది నిజముగ అతిస్వల్పమగు బ్రహ్మరూపము. దానిలో నెద్ది నీవో, దానిలో నెద్ది దేవతలలో నున్నదో, దీనిని నీవు ఆలోచింపవలెను. నేనది తెలిసినదిగ తలంచుచున్నాను.

1. If thou thinkest that thou knowest It well, little indeed dost thou know the form of the Brahman. That of it which is thou, that of it which is in the gods this thou hast to think out. I think it known.

మూ. నాహం మన్యే సువేదేతి నోనవేదేతి వేదచ।
యోనస్తద్వే తద్వేద నోనవేదేతి వేదచ॥ (౨)

నాకది బాగా తెలియునని నేను తలంచను, అయినను నాకది తెలియ జాలనిది కాదని నాకు తెలియును. మనలో నెవడిది తెలిసికొనునో దాని నాతడెఱుగును; తనకది తెలియనిది కాదని అతడెఱుంగును.

2. I think not that I know It well and yet I know that It is not unknown to me He of us who knows it, knows that; He knows that It is not unknown to him.

మూ. యస్యామతం తస్యమతం
మతంయస్య నవేదసః।
అవిజ్ఞాతం విజానతాం
విజ్ఞాత మవిజానతాం॥ (3)

ఎవనిచే నది చింతింపబడలేదో దాని చింతన మతనికి గలదు; ఎవనిచే నది చింతింపబడునో దాని నతడెఱుగడు. దానినిగూర్చి విచారము చేయ

వారి వివేకమునకది తెలియని దగుచున్నది. దానిని గూర్చి విచారము చేయ నొల్లని వారిచే నది వివేకింపబడుచున్నది.

3. He by whom It is not thought out, has the thought of It; he by whom It is thought out, knows It not. It is unknown to the discerment of those who discern of It, by those who seek not to discern of It, It is discerned.

మూ. ప్రతిబోధ విదితం మత
మమృతత్వం హి విన్దతే।
ఆత్మనా విన్దతే వీర్యం
విద్యయా విన్దతేఽమృతమ్॥ (౪)

దానిని ప్రతిబింబించు ప్రబోధముచే నది తెలిసికొనబడినపుడంత యొకడు దాని చింతనము కలిగియున్నాడు. ఏలన అతడు అమృతత్వమును కాంచుచున్నాడు; ఆత్మవలన ప్రాప్తిఁబొందుటకు శక్తిని కాంచుచున్నాడు. జ్ఞానముచే నమృతత్వమును బడయునొకడు.

4. When it is known by perception that reflects it, then one has the thought of it, for one finds immortality; by the self one finds the force to attain and by knowledge one finds immortality.

మూ. ఇహచేదవేదీదథ సత్యమస్తి
నచేదిహావేదీన్మహతీ వినష్టిః।
భూతేషు భూతేషు విచిత్య ధీరాః
ప్రేత్యాస్మాల్లోకా దమృతా భవన్తి॥ (౫)

ఇక్కడ ఒకడా జ్ఞానమును పొందినట్లయిన ఆతడు యదార్థముగ నున్నాడు. ఒకడా జ్ఞానమును ఇక్కడ పొందనట్లయిన అంత వినాశము మహత్తరమైనదగు ధీమతులు భూతము లన్నిటినుండి దానిని వివేకించి యీ లోకమునుండి ముందుకుజని అమరులగుచున్నారు.

5. If here one comes to that knowledge then one truely is, if here one comes not to the knowledge, then great is the perdition. The wise distinguish that in all kinds of beings and they pass forward from this world and become immortal.

## తృతీయ ఖండము

మూ. బ్రహ్మహదేవేభ్యో విజిగ్యే తస్యహ
బ్రహ్మణో విజయే దేవా అమహీయన్త
త ఐక్షన్తాస్మాకమేవాయం విజ
యోఽస్మాక మేవాయం మహిమేతి॥ (౧)

దేవతల కొఱకు ఆదిత్యుడు (బ్రహ్మము) విజయమును గాంచెను. ఆనిత్యుని విజయములో దేవతలకు గొప్పదనము చేకూరెను.

1. The Eternal conquered for the gods and in that victory of the Eternal gods came to greatness. This was what hey saw, "ours is this victory, ours is this greatness".

మూ. తద్ధైషాం విజజ్ఞౌ తేభ్యోహ ప్రాదుర్బభూవ
తన్నవ్య జానన్త కిమిదం యక్షమితి॥ (౨)

వారి ఈ తలంపునది గుర్తించినది (తెలిసికొనినది); వారికది ప్రత్యక్షమాయెను. వారు దానిని వివేకింపజాలరైరి, ఇది యేమద్భూతమో (ఈ యక్షమేమిటో)?

2. That marked this thought of theirs; to them That became manifest. They could not discern of that, what was this mighty Daemon?

మూ. తేఽగ్ని మబ్రువన్ జాతవేద ఏతద్వి
జానీహి కిమేతద్య క్షమితి తథేతి॥ (౩)

"ఎల్ల పుట్టుకల నెఱిగిన వాడా, ఓ అగ్నిదేవా దీనిని తెలిసికొనుము. ఇది యేమహద్భూతమో (ఈ యక్షమేమిటో)" యని వారు అగ్నితో ననిరి ఆతడు "అలాగే యగుగాక" యనెను.

3. They said to Agni "O knower of all Births, this discern, what is this mighty Daemon" He said, "So be it."

మూ. తదభ్య ద్రవత్తమభ్యవదత్కో సీతి అగ్నిర్వా
అహమస్మీ త్యబ్రవీజ్జాత వేదావా అహమస్మీతి (౪)

దానిపైకతడురికెను; 'నీవెవరవు?' అని, అది అతనినడిగెను. 'నేనగ్నిని ఎల్ల పుట్టుకల నెఱింగిన వాడను (జాతవేదుడను)' అనెనతడు.

4. He rushed upon that; It said to him, " Who art thou". "I am Agni, he said " and I am the Knower of all Births".

మూ. తస్మిన్ స్త్వయి కింవీర్య మిత్యపీదగ్ం సర్వం
దహేయం యదిదం పృథివ్యామితి॥ (౫)

"అట్టిది నీవగుటచే, నీయందలి శక్తి యెయ్యది." "ఇదంతయు— పృథివియందుండున దంతయు దహింపగలను."

5. "Since such thou art, what is the force in thee?" "Even all this I can burn, all this that is upon the earth."

మూ. తస్మై తృణం నిదధా వేతద్దహేతి
తదుపప్రేయాయ సర్వజవేన
తన్న శశాక దగ్ధుం సతత ఏవ నివవృతే
నైతదశకం విజ్ఞాతుం యదేతద్యక్ష మితి॥ (౬)

అది అతనిముందొక గడ్డిపోచనుంచె; "దీనిని దహించు" మన, అతడు దానిపైకి తన సర్వజవముతో వెళ్ళెను, దానినతడు దహింపలేకపోయెను, అక్కడనే అతడు స్థంభించిపోయెను, అక్కడనుండే అతడు మరలిపోయెను; "నేను దానిని తెలిసికొనలేకపోతిని, ఇది ఏమహాద్భుతమో (ఈయక్షమేమిటో)"

6. That set before him a blade of grass; "This burn." He went to it with all his speed and he could not burn it.

Even there he ceased, even thence he returned; "I could not discern of That, what is this mighty Daemon".

మూ. అథవాయు మబ్రువన్ వాయవే,
తద్విజానీహి కిమే తద్య క్షమితి తథేతి॥ (౭)

వారు వాయువుతో ననిరి, ఓ వాయూ! దీనిని తెలిసికొనుము, ఇది యేమహాద్భుతమో (కఃయక్షమేమిటో) "అలాగేయగుగాక" అనెనతడు.

7. Then they said to Vayu, "O Vayu, this discern· what is this mighty Daemon." He said, "So be it".

మూ. తదభ్యద్రవత్తమ భ్యవదత్కోఽసీతివా యుర్వా।
అహమస్మీత్యబ్రవీన్మాతరి శ్వావా అహమస్మీతి॥
(౮)

అతడుదానిపై కురికినంత అది "నీ వెవరు?". అని అడిగెను. "నే వాయువును" "విషయముల మాతయందు విస్తరించు వాడను నేను" అనె నతడు.

8. He rushed upon That, It said to him, "Who art thou?" "I am Vayu," he said, "and I am he that expands in the Mother of things."

మూ. తస్మిన్ స్త్వయికిం వీర్యమిత్య
పీదగ్ సర్వమాదదీయం
యదిదం పృథివ్యా మితి॥ (౯)

"అట్టిది నీ పగుటచే, నీయందలి శక్తి యెయ్యది?" యన "ఇదం తయును— పృథివియందుండు నదంతయును నేను నాకై తీసికొనగలను.

9. "Since such thou art, what is the force in thee?" "Even all this I can take for myself all this that is upon the earth."

మూ. తస్మై తృణం నిదధా వేతదా దత్స్వేతి
తదుప ప్రేయాయ
సర్వజవేన తన్న శశా కాదాతుం సతత ఏవ
నివవృతే
నైతదశకం విజ్ఞాతుం యదేత ద్యక్షమితి॥ (౧౦)

అది ఆతని ముందొక గడ్డిపోచనుంచి "దీనిని తీసికొనుమనెను". అంతనాతడు దానిపైపు తన సర్వశక్తులతో వెళ్లెను. ఆతడు దానిని తీసికొనలేకపోయెను. అక్కడనే అతడు స్థంభించిపోయి, అక్కడనుండే అతడు మరలిపోయెను. "నేను దానిని తెలిసి కొనలేక పోతిని. ఇది ఏ మహాద్భుతమో (ఈః యక్ష యేమిటో) ?యని తలచె.

10. That set before him a blade of grass; "This take." He went towards it with all his speed and he could not take it. Even there he ceased, even thence he returned; "I could not discern of that, what is this mighty Daemon."

మూ. అథేన్ద్ర మబ్రువన్మఘ వన్నేతద్వి
జానీహి కిమే తద్యక్షమితి
తథేతి తదభ్యద్రవత్త స్మాత్తిరోదధే॥ (౧౧)

అంత వారింద్రునితో "మఘవాధిపా (మఘవంతుడా). ఈ మహాయక్ష్య తము ఏమిటో? తెలిసికొన మనిరి. ఆతడు " అటులనేయగుగాక " యని, దానినాతడు సమీపింప, అది అతని ఎదుటనుండి తిరోహిత మయ్యెను.

11. Then they said to Indra, "Master of plentitude, get thou the knowledge, what is this mighty Daemon." He said, "So be it." He rushed upon That, That vanished from before him.

మూ. సతస్మిన్నే వాకాశే స్త్రియ మాజగామ
బహు శోభామానా ముమాం హైమవతీం
తాంగ్ హోవాంచ కిమే తద్యక్ష మితి॥ (౧౨)

ఆకాశమునందాతడు ఒక స్త్రీ రూపమును జూచెను. ఆమె హిమవత్పర్వతపుత్రి, ఉమాదేవి, బహురూపములతో శోభిల్లుచు గానుపించెను. అతడామెతో, "ఇది ఏ మహాయక్ష్యతమో (ఈ యక్షయేమిటో) అనెను.

12. He in the same other came upon the woman, even upon Her who shines out in many forms, Uma daughter of snow summits. To her he said, "What was this Mighty Daemon?"

## చతుర్ధ ఖండము

మూ. సాబ్రహ్మేతి హోవాచ బ్రహ్మణో వా
ఏతద్విజయే మహీ యధ్వమితి
తతో హైవ విదాఞ్చకార బ్రహ్మేతి॥ (౧)

ఆమె అతనితో "అది శాశ్వతమైన (బ్రహ్మము)ది: యే విజయము వలన మీరు శక్తివంతులుగ వృద్ధిజెందుచున్నారో, ఆవిజయము ఆ శాశ్వితుని (బ్రహ్మ)ద" నెను. అంత నాతడు అది బ్రహ్మమని తెలిసికొనగలిగెను.

1. She said to him "It is the Eternal. Of the Eternal is the victory in which ye shall grow to greatness." Then alone he came to know that this was the Brahman.

మూ. తస్మాద్వా ఏతేదేవా అతితరామి
వాన్యా౯ దేవా౯ యదగ్ని వాయు
రిన్ద్రస్తే హ్యేనన్నె దిష్టం
పస్పృశుస్తే ...................... (౨)

అందువలననే యీ దేవతలు, అగ్ని, వాయువు, ఇంద్రుడు కూడ యితర దేవతలకన్న అతీతులుగ వున్నారు. ఏలనన. వారు దాని (బ్రహ్మ) స్పర్శకు అతి సమీపముగ నున్నారు.*..........

2. Therefore are these gods as it were beyond all the other gods, even Agni and Vayu and Indra because they come nearest to the touch of That.................

---

* ఆదియందు వల్లించినవారి పొరపాటు వలననో లేక ఈవలి వ్రాతప్రతుల యందలి తప్పువలననో ఈ మంత్రమందలి మిగత భాగము అతి భ్రష్టు పట్టినది. అదీరీతి నున్నది. "They he first came to know that it was the Brahman" "వారు అతడు అది బ్రహ్మమని తెలిసికొన మొదట వచ్చినది." ఇది వాస్తవ విషయంకాదు – భావముకాదు – వ్యాకరణముకాదు. మూడవ మంత్రముయొక్క చివరి భాగము దీనిలో ప్రవేశించి రెండవ మంత్రముయొక్క అసలు చివర భాగమును లుప్తపఱచినది.

మూ. తస్మాద్వా ఇన్ద్రో ఽతితరామి వాన్యాన్ దేవాన్
స హ్యేనన్నేదిష్ఠం పస్పర్శ స హ్యేనత్ప్రథమో
విదాఞ్చకార బ్రహ్మేతి॥ (౩)

కావున ఇంద్రుఁడితర దేవతలందరికన్నను అతీతుఁడయినాఁడు. దాని (బ్రహ్మముయొక్క) స్పర్శకు అత్యంత సన్నిహితముగ ఆతఁడు వచ్చెను. మఱియు నది బ్రహ్మమని ముందుగా నతఁడు తెలిసికొనెను.

3. Therefore is Indra as it were beyond all the other gods because he came nearest to the touch of That, because he first knew that It was the Brahman.

మూ. తస్యైష ఆదేశో యదేతద్విద్యుతో
వ్యద్యుతదా ఇతీన్న్యమీ
మిషదా ఇత్యధిదైవతమ్॥ (౪)

ఇప్పుడు దానియొక్క సూచన ఇది: దేవతలకు (అధిదైవతము) యగునది, అద్దానియందు మనపై మెఱుపు మెఱసినట్లు లేదా రెప్పపాటు వంటిదిగ యున్నది.

4. Now this is the indication of That,— as is this flash of lightning upon us or, as is this falling of the eyelid, so in that which is of the gods.

మూ. అథాధ్యాత్మం యదేతద్గచ్ఛతీవచ
మనోఽనేన చైతదుపస్మర
త్యభీక్ష్ణం సంకల్పః॥ (౫)

ఇకదానియందు ఆత్మపైనదేది- ఈ మనస్సు యొక్క వ్యాపారములు అద్దానికే చెందినట్లు, అద్దానివలననే జరుగుచున్నట్లు తెలియుచున్నది. చింతనలయందలి ఇచ్ఛాశక్తి సదా అద్దానినే జ్ఞాపకముంచు కొనుచున్నది.

5. Then in that which is of the Self — as the motion of this mind seems to attain to That and by it afterwards the will in the thought continully remembers it.

మూ. తద్ధ తద్వనం నామ తద్వనమిత్యుపాసి
తవ్యం స య ఏతదేవం వేదాభి
హైనం సర్వాణి భూతాని సంవాఞ్ఛన్తి॥ (౬)

"పరమానందమని" దాని నామము. అది పరమానందమని మనుజుడు దానిని వెంబడింప (ఉపాసింప) వలెను. దాని నారీతి నెఱిగినవానిని, సర్వభూతములు నిశ్చయముగ వాంఛించును.

6. The name of That is 'That Delight;' as That Delight one should follow after it. He who so knows That towards him verily all existences yearn.

మూ. ఉపనిషదం భో బ్రూహీత్యుక్తా త
ఉపనిషద్బ్రాహ్మీం వావ త
ఉపనిషద మబ్రూమేతి॥ (౭)

నాకు ఉపనిషత్తు చెప్పబడినదని మీరంటిరిగాన "నాకు ఉపనిషత్తు చెప్పుము".* నిశ్చయముగా, మేము శాశ్వత (బ్రహ్మ) ని గూర్చి చెప్పినదే ఉపనిషత్తు.

* ఉపనిషత్తనగా అంతర్జ్ఞానము, పరమ్మాది సదసత్త్వమందు ప్రవేశించి దానియందు స్థిరపడియున్నదో అది,

7. Thou hast said "speak to me Upanishad" spoken to thee is Upanishad. Of the Eternal verily is the Upanishad that we have spoken,

మూ. తస్యైతపోదమః కర్మేతి ప్రతిష్ఠా
వేదా స్సర్వాఙ్గాని
సత్యమాయతనం॥ (౮)

ఈ జ్ఞానమునకు తపస్సు (అంతరేంద్రియ నిగ్రహము,) ఆత్మ నిగ్రహము, కర్మములు పునాదులు, వేదములు దాని అంగములు, సత్యము దాని యునికిపట్టు.

8. Of this knowledge austerity and self conquest and works are the foundation, the Vedas are its limbs, truth is its dwelling place.

మూ. యోవా ఏతామేవం వేదా పహత్య పాప్మానమనన్తే
స్వర్గలోకే జ్యేయే ప్రతితిష్ఠతి ప్రతితిష్ఠతి॥ (౯)

(ఈ తీరున) ఈ జ్ఞానము నెవడెఱుగుచున్నాడో తననుండి పాపమును తొలగించుకొని ఆ విశాలతర లోకములో అనంత స్వర్గములో స్థిరస్థాయి యగుచున్నాడు-స్థిరస్థాయి యగుచున్నాడు.

9. He who knows this knowledge, smites evil away from him and in that vaster world and infinite heaven finds his foundation, yea he finds his foundation.

214.592 AFA
Acc No. 21091